బంగారుబాట

# సమాజ సేవకులు

## డా॥ బి.వి. పట్టాభిరామ్ Ph.D.

ఎమెస్కో

సమాజ సేవకులు

డా॥బి.వి. పట్టాభిరామ్ Ph.D
ప్రశాంతి కౌన్సిలింగ్ & HRD సెంటర్,
E1 సామ్రాట్ కాంప్లెక్సు, సెక్రటేరియట్ రోడ్,
హైదరాబాదు – 500 004,
Phones: 040-2339 6090/2323 3232
e-mail: bvpattabhiram@hotmail.com
www.pattabhiram.com

ప్రథమ ముద్రణ
నవంబర్, 2002

మూల్యము : రూ. **35-00**

ముద్రణ:
వాసు ఆఫ్‌సెట్ ప్రింటర్స్
విజయవాడ - 3

కూర్పు :
పల్లవి గ్రాఫిక్స్
కాకినాడ. ఫోన్: 0884-2361158

ప్రచురణ
ఎమెస్కో బుక్స్
1-2-7, బానూకాలనీ,
గగన్‌మహల్ రోడ్, దోమలగూడ
హైదరాబాద్ – 500 029, తెలంగాణ
ఫోన్ & ఫ్యాక్స్ : 040-23264028
www.emescobooks.com
e-mail: emescobooks@yahoo.com

# నామాట

ఏ మహనీయుడి చరిత్ర చదివినా, వారి బాల్యంలో ఇంట్లో పెద్దలు కథలు చెప్పేవారనీ, మానవతా విలువలు బోధించేవారనీ, మహాత్ముల చరిత్రలు చెప్పి, ప్రేరణ కల్గించేవారనీ ఉంటుంది. ఇప్పుడు కాలం మారింది. కథలు చెప్పేవారు కంచికి చేరారు. తల్లిదండ్రులిద్దరు ఉద్యోగాలు, వ్యాపారాలు లేదా ఇతర వ్యవహారాల్లో పడిపోయారు. సమష్టి కుటుంబాలు సన్నబడిపోయాయి. మరి నేటి బాల బాలికలకు కథలు చెప్పేదెవరు అంటే 'టెలివిజన్' అనే సమాధానం వస్తుంది. మనముందు తరానికి సంబంధించిన మహనీయుల గురించి, వారు అనుసరించిన బాటల గురించి చెప్పేదెవరు? పిల్లలకు అటువంటి వారి గురించి ఒకటిరెండు పాఠాలు పెట్టినా, మళ్ళీ మరొకరు వచ్చి ఆ పాఠాలు తీసేయడం జరుగుతుంది. అందుకే నేటి బాలబాలికలకు ఇటువంటి పుస్తకాల అవసరం ఉందనిపించి ఈ రచనలు చేసాను. వీటికి ప్రేరణ కల్గించినవారిద్దరు; మా నాన్నగారు భావరాజు సత్యన్నారాయణగారు. ఆయన చార్టర్డు ఇంజనీరుగా ఉండేవారు. 93 ఏళ్ళు జీవించారు. రెండవవ్యక్తి ప్రముఖ పాత్రికేయులు శ్రీ పొత్తూరి వెంకటేశ్వర్రావు గారు. ఆయన ఆంధ్రప్రభ వార పత్రికలో ఈ వ్యాసాలు రాయించారు. దాదాపు మూడేళ్ళపాటు 'బాలలకు బంగారుబాట' శీర్షికతో వీటిల్లో కొన్ని వ్యాసాలు ప్రచురించారు. వారికి, పత్రిక యాజమాన్యానికి కృతజ్ఞతలు.

ఆంధ్రప్రభలో ఈ జీవితగాథలు ప్రచురితమవుతున్న సమయంలోనే వేలాది పాఠకులు రాసిన లేఖలు నాలో ఎంతో ప్రేరణ కల్గించాయి. కొన్ని జిల్లాల్లో హెడ్మాస్టర్లు పిల్లలచేత పాఠశాల అసెంబ్లీలో ప్రతి సోమవారం చదివిస్తున్నట్లు. శనివారం దానికి సంబంధించిన మౌఖిక పరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపినపుడు నాకెంతో ఆనందం కల్గింది. అలాగే కర్నాటక, మహారాష్ట్ర ప్రభుత్వాలు తమ తెలుగు పాఠాల్లో 7,9వ తరగతుల్లో నా వ్యాసాలు ప్రచురించినపుడు నాకు పరమానందం కలిగింది.

ఈ సీరిస్‌లో ప్రస్తుతం ఆరు పుస్తకాలు మీకోసం సిద్ధంగా ఉన్నాయి. అవి 1.స్ఫూర్తి ప్రదాతలు, 2. జాతిరత్నాలు, 3. కళాకారులు, 4. సంఘసేవకులు, 5. సాహిత్యవేత్తలు, 6. శాస్త్రవేత్తలు. ఇవి పిల్లలకే కాక పెద్దలకు కూడా స్ఫూర్తి కలిగిస్తాయన్న విశ్వాసం నాకుంది. అందుకే ఇవి చదవండి, చదివించండి. బాలబాలికలకు బహుమతిగా అందించండి. వారిలో ప్రేరణ కలిగించండి.

ఈ పుస్తకంలో చక్కని చిత్రాలు గీసిన మా అన్నయ్య శ్రీ బి.వి.సత్యమూర్తికి, ప్రముఖుల చరిత్ర పుస్తకాలు సంపాదించిపెట్టిన హితులు ఉన్నారు వారందరికీ నమస్కృతులు.



## ఇందులో...


1. పౌల్ సి. హారీస్ . . . . . . . . . . . . . . . . 5
2. జోసెఫ్ డామియన్ . . . . . . . . . . . . . . . 9
3. బాబా ఆమ్టే . . . . . . . . . . . . . . . . . 13
4. మెల్విన్ జోన్స్ . . . . . . . . . . . . . . . . 16
5. రామన్ మెగసెసే . . . . . . . . . . . . . . . 19
6. జీన్ హెన్రీ డ్యూనంట్ . . . . . . . . . . . . . 22
7. అబ్రహం లింకన్ . . . . . . . . . . . . . . . 25
8. రాబర్ట్ స్టీఫెన్‌సన్ స్మిత్ బాడెన్‌పవెల్ . . . . . 28
9. రఘుపతి వెంకటరత్నం నాయుడు . . . . . . 31
10. అనప్పిండి సీతమ్మ (డొక్కా సీతమ్మ) . . . . . 34
11. రాజారామ్ మోహనరాయ్ . . . . . . . . . . . 37
12. జంషెడ్ జీ టాటా . . . . . . . . . . . . . . . 40
13. హెలెన్ కెల్లర్ . . . . . . . . . . . . . . . . 43
14. అనీబిసెంట్ . . . . . . . . . . . . . . . . . 46
15. మీర్‌యూసఫ్ ఆలీఖాన్ (సాలార్‌జంగ్) . . . . 49
16. ఫ్లారెన్స్ నైటింగేలు . . . . . . . . . . . . . 52
17. కందుకూరి వీరేశలింగం . . . . . . . . . . . 55
18. మదర్ థెరిసా . . . . . . . . . . . . . . . . 58
19. ఎలిజబెత్ ఫ్రై . . . . . . . . . . . . . . . . 61
20. దుర్గాబాయి దేశ్‌ముఖ్ . . . . . . . . . . . . 64
21. అరవిందుడు . . . . . . . . . . . . . . . . . 67
22. లూయీస్ బ్రెయిలీ . . . . . . . . . . . . . . 69
23. డా. భోగరాజు పట్టాభి సీతారామయ్య . . . . 72
24. శామ్యూల్ జాన్సన్ . . . . . . . . . . . . . . 75
25. ద్వారకనాథ్ శాంతారామ్ కోట్నీస్ . . . . . . 78

# స్వచ్ఛంద సేవ



**పాల్ సి. హారీస్**

**(1868- 1947)**

**అమెరికా దేశస్తుడైన హారిస్ విశ్వవిఖ్యాతి గాంచిన 'రోటరీ' స్వచ్ఛంద సేవా సంస్థ సంస్థాపకులలో ముఖ్యుడు. వివిధ వృత్తులకు సంబంధించిన మనః ప్రవృత్తులను అధ్యయనం చెయ్యడానికి తన న్యాయవాద వృత్తిని త్యజించి ఒక సాధారణ కార్మికుడుగా జీవించి మానవతావాదిగా వినుతికెక్కిన మహానుభావుడు.**

ఒక పల్లెటూరి వ్యక్తికి అకస్మాత్తుగా ఓ అనుమానం వచ్చిందట. ఆకాశం అంత పెద్దదిగా ఉన్నా, అది ఎటువంటి ఆధారం లేకుండా పైన గాలిలో ఉంది. చిన్న మంచానికి కూడా నాలుగు కోళ్లుంటేనే కానీ నిలబడదు. అలాంటిది ఆకాశం ఎటువంటి స్తంభాలు లేకుండా ఎలా నిలబడింది? అని అనుమానపడి, ఊర్లో చాలా మందిని అడిగాడు. ఎవరూ అతనికి తృప్తి కలిగించే సమాధానం చెప్పలేకపోయారు. కొందరు నీకు పిచ్చెక్కింది అని తిట్టారు. అయితే పాపం, అతను నిరుత్సాహపడక ఆకాశం అంచు చూద్దామని అలా నడుచుకుంటూ చాలా దూరం వెళ్ళిపోయాడు. దారిలో కనపడిన వారందరినీ అడిగినా అతనికి సమాధానం లభించలేదు.

చివరికి ఒక ఋషి కనపడి "దీనికి సమాధానం కావాలంటే నువ్వు ఈ పక్కనున్న పట్టణంలో రేపు ఉదయం అందరూ నడిచే బాటలో పడుకుని, ప్రాణం పోతున్న ఒక రోగిలా నటించు, తరువాత మిగతా విషయం చెప్తాను" అన్నాడు. ఋషి చెప్పినట్లే మర్నాడు అతను అలాగే చేశాడు. ఆ దారిన ఎందరో నడిచి వెళ్ళారు. అయితే ఎవ్వరూ అతన్ని పట్టించుకోలేదు. కొందరు తాగి పడ్డాడని అన్నారు. మరి కొందరు ఒళ్ళు కొవ్వెక్కి చెడ తిరిగి రోడ్డు మీద పడ్డాడన్నారు. మధ్యాహ్నం వేళలో ఒక వృద్ధ బడిపంతులు "అయ్యో పాపం, ఎవరో దిక్కుమాలిన



వ్యక్తి రోగంతో బాధపడుతున్నాడు. అతనికి వైద్యం చేస్తే పుణ్యం ఉంటుంది." అని అనుకుని, ఇద్దరు విద్యార్థుల సహాయంతో డాక్టరు వద్దకు తీసుకువెళ్తూండగా దారిలో వారికి ఋషి ఎదురయి ఆ వ్యక్తిని లేపి "చూడు నాయినా, ఈ భూమిపై ఇంకా ఇలాంటి మానవత్వం ఉన్న మనుష్యులు ఉండబట్టే ఈ ఆకాశం ఎటువంటి గుంజల ఆధారం లేకుండా నిలబడుతుంది" అని చెప్పాడు. ఉపకారం అంటే ఊర్లోంచి పారిపోయే మనస్తత్వం గల మనుషులున్న ఈ లోకంలో అలాంటి మానవతావాదులు కూడా కొందరు జీవించారు. వారిలో రోటరీ క్లబ్ స్థాపకుడు, పాల్ హారీస్ అతి ముఖ్యమైనవాడు.

పాల్ సి. హారీస్ 1868 ఏప్రిల్ 19న అమెరికాలోని విస్కాన్సిన్ సమీపంలోని రాశిన్ అనే గ్రామంలో జన్మించాడు. తండ్రి జార్జికి వ్యాపారంలో విపరీతంగా నష్టాలు రావటం వలన దివాళా తీసాడు. కొడుకులు తన వద్ద ఉంటే చదువు సాగదని గ్రహించి, హారీస్‌ని, అతని అన్న సిసిల్‌ని వెర్మాంట్ నగరంలోని తన తండ్రి వద్దకు పంపివేశాడు. అక్కడ తాతగారి పర్యవేక్షణలో ఆ ఇద్దరూ ఎంతో క్రమశిక్షణతో పెరిగి శ్రద్ధగా చదువుకోసాగారు.

హారీస్‌కి చిన్నతనం నుంచి పేదలకు చేతనైనంత సహాయం చేయాలనే తపన ఎక్కువగా ఉండేది. దుర్భర దారిద్ర్యం అనుభవిస్తున్న కొంతమంది దురదృష్టవంతులపై సమాజం చిన్నచూపు చూడటం, వారికి వైద్య, విద్య సౌకర్యాలు కల్పించడం పట్ల నాయకులు శ్రద్ధ చూపకపోవడం, వారికి చట్ట సమ్మతంగా రావలసిన హక్కులు స్వార్థపరులైన కొందరు కాలరాచినపుడు వారికి అండగా న్యాయవాదులెవరూ ఉండకపోవడం అతని మనసును కలచివేశాయి. అందువల్ల తాను బాగా చదువుకొని న్యాయవాద వృత్తి చేపట్టి, వారికి సేవ చేయాలని నిర్ణయించుకున్నాడు.

తాతగారి అనుమతితో న్యూజెర్సీలోని ప్రిన్స్‌టన్ యూనివర్శిటీలో చేరి 'లా' చదువుతుండగా తాతగారు మరణించారు. ఆర్థిక ఇబ్బందువలన చదువు మానేసి, ఇంటికి వెళ్లి చిన్న చిన్న ఉద్యోగాలు చేశాడు. కానీ మళ్ళీ బామ్మ ప్రోత్సాహంతో కాలేజీలో చేరాడు. అయితే ఈసారి ఆవిడ మరణించింది. అయినా పట్టు విడవక ఆమె అంతిమ కోరిక తీర్చాలని నిర్ణయించుకుని చదువు పూర్తి చేసి న్యాయవాద వృత్తి చేపట్టాడు.

తెల్లనివన్నీ పాలు, నల్లనివన్నీ నీళ్లు అని నమ్మే సున్నితమైన మనస్తత్వం గల హారీస్‌కి న్యాయవాదవృత్తిలో ఎన్నో ఎదురుదెబ్బలు తగిలాయి. తాను "ఆ వృత్తికి పనికి రాను"